**77వ అధ్యాయం**

# ٧٧ ـ بَـابُ الْغَضَـبِ إِذَا انْتُهِكَـتْ حُرُمَاتُ الشَّرْعِ وَالانْتِصَارِ لِدِينِ اللهِ تَعَالَى

# షరీఅత్ ఆదేశాల పట్ల అపచారం జరిగితే ఆగ్రహం వ్యక్తం చేయాలి, దైవధర్మానికి తోడ్పడాలి

قـال الله تعـالـى: ﴿ وَمَن يُعَظِّمْ حُرُمَٰتِ ٱللَّهِ فَهُوَ خَيْرٌ لَّهُۥ عِندَ رَبِّهِۦ ﴾ [الحج: ٣٠]. وقال تعالى: ﴿ إِن تَنصُرُوا۟ ٱللَّهَ يَنصُرْكُمْ وَيُثَبِّتْ أَقْدَامَكُمْ ﴾ [محمد: ٧]

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

“ఎవడైనా అల్లాహ్ విధించిన పవిత్ర నియమాలను గౌరవిస్తే, అది అతని ప్రభువు దృష్టిలో స్వయంగా అతడికి శ్రేష్ఠమైనది.”

*(అల్ హజ్ : 30)*

“విశ్వాసులారా! మీరు అల్లాహ్‌కు సహాయం చేస్తే, ఆయన మీకు సహాయం చేస్తాడు, మీ పాదాలను స్థిరంగా ఉంచుతాడు”

*(ముహమ్మద్ - 7)*

٦٤٩ ـ وعن أبي مسعودٍ عقبةَ بنِ عمرٍو البدريِّ رضي الله عنه قال: جَاءَ رَجُلٌ إلى النبيِّ ﷺ، فقال: إِنِّي لأَتَأَخَّرُ عَن صَلاةِ الصُّبحِ مِن أَجْلِ فلانٍ مِمَّا يُطِيل

649. హజ్రత్ అబూ మస్‌వూద్ ఉఖ్బా బిన్ అమ్ర్ బద్రీ (రజి) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళి ఫలానా అతను నమాజ్ సుదీర్ఘంగా చేయిస్తుండటం వల్ల తను ఫజ్ర్ వేళ సామూహిక నమాజ్‌లో పాల్గొనలేక పోతున్నానని ఫిర్యాదు చేశాడు. ఆ సందర్భంగా దైవప్రవక్త (సల్లం) (ప్రజలకు ఉపన్యాసమిస్తూ) విపరీతమైన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అంతకుముందు ఏ ఉపన్యాసంలోనూ ఆయన అంతగా కోపగించుకోవటం నేను చూడలేదు.

بنا! فما رأيتُ النبيَّ ﷺ غضبَ في موعظةٍ قطُّ أشدَّ مما غضبَ يومئذٍ؛ فقال: «يا أيُّها النَّاسُ! إنَّ منكم مُنفِّرين. فأيُّكم أمَّ النَّاسَ فليُوجِز؛ فإنَّ من ورائِهِ الكبيرَ والصَّغيرَ وذا الحَاجَةِ» متفقٌ عليه.

అప్పుడాయన ప్రజలకు హితబోధచేస్తూ, "జనులారా! మీలో కొందరు ప్రజలకు ధర్మం పట్ల విరక్తిపుట్టించేవారున్నారు. బాగా గుర్తుంచుకోండి! మీలో ప్రజలకు నమాజ్ చేయించేవారు క్లుప్తంగా చేయించాలి. ఎందుకంటే మీ వెనుక నమాజ్ చేసేవారిలో వృద్ధులు, చిన్నపిల్లలు, పని మీద వెళ్ళాల్సినవారు కూడా ఉంటారు.
*(బుఖారీ - ముస్లిం)*

*(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

పై హదీసు ద్వారా నాలుగు విషయాలు బోధపడుతున్నాయి. ఒకటి : ప్రజలను ఇబ్బందుల్లో పడవేసే సమస్య గురించి ప్రజానాయకునికి ఫిర్యాదు చేయవచ్చు. రెండు : ధర్మాదేశాలు ఉల్లంఘించబడుతున్నప్పుడు కోపాన్ని వ్యక్తం చేయవచ్చు. మూడు : ముక్తదీలను దృష్టిలో పెట్టుకొని ఇమాము నమాజును మరీ సుదీర్ఘంగా కాకుండా సంక్షిప్తంగా చేయించాలి. నమాజు లేక ఖుర్ఆన్ పారాయణం సంక్షిప్తంగా చేయటమంటే దైవప్రవక్త విధానాన్ని, నమాజులో పాటించవలసిన కనీస స్థిమితాన్ని కూడా లెక్కచేయకుండా కాకి పొడిచినట్టు నేలమీద త్వరత్వరగా సజ్దాలు కొట్టి నమాజు ముగించేయటం కాదు. పైగా ఇమాము అయినవాడు ఇటు నమాజు విధులను చక్కగా నిర్వర్తిస్తూ అటు ముక్తదీలకు కూడా భారం అనిపించకుండా మధ్యరకమైన నమాజు చేయించాలి. ఇకపోతే నాల్గవ విషయం : ఇమాము అయినవాడు ప్రజలకు ఆరాధన మీద విసుగు పుట్టించే పద్ధతులను అవలంబించరాదు.

٦٥٠ ـ وعن عائشةَ رضي الله عنها قالت: قَدِمَ رسولُ اللهِ ﷺ مِنْ سَفَرٍ، وقَدْ سَتَرْتُ سَهْوَةً لي بقِرام فيهِ تَماثِيلُ، فلَمَّا رآهُ رسولُ اللهِ ﷺ هتكَهُ وتَلَوَّنَ وجهُهُ وقَالَ: «يا عائشةُ! أشدُّ النَّاسِ عذاباً عِندَ اللهِ يَوْمَ القِيامَةِ الَّذينَ يُضاهُونَ بخَلْقِ اللهِ» متفقٌ عليه. «السَّهْوَةُ»: كالصُّفَّةِ تكونُ بين يدي البيت. و«القِرام» بكسر القاف: سِتر رقيق، و«هتكه»: أفسد الصورة التي فيه.

650. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : నేను మా ఇంటి గుమ్మానికి ఒక తెర వ్రేలాడదీసి ఉంచాను. దాని మీద బొమ్మలు వేసి ఉన్నాయి. దైవ ప్రవక్త (సల్లం) ప్రయాణం నుంచి తిరిగొచ్చినప్పుడు దాన్ని చూసి (వెంటనే) ఆ బొమ్మల రూపాల్ని మార్చేశారు. ఆగ్రహంతో ఆయన ముఖవర్ణం మారి పోయింది. తర్వాత ఆయన నాతో, "ఆయిషా! దేవుని సృష్టిని పోలిన వాటిని

సృష్టించేవారికి ప్రళయదినాన అందరి కన్నా తీవ్రమైన శిక్ష విధించబడుతుంది" అని చెప్పారు. (బుఖారీ - ముస్లిం)

*(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని వస్త్రధారణ ప్రకరణాలు)*

651. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) గారే చేసిన కథనం : ఓసారి మఖ్జూమ్ కుటుంబానికి చెందిన ఒక స్త్రీ దొంగ తనం చేసింది. (ఆమెకు హస్తఖండన శిక్ష విధించబడుతుంద నటంతో) ఖురైషులు ఆందోళన చెందారు.

అప్పుడు వారు పరస్పరం సంప్రతించుకొని 'ఈ విషయమై దైవప్రవక్త (సల్లం)తో ఎవరు మాట్లాడతారు?' అని అన్నారు. వారిలో కొందరు సలహా ఇస్తూ ఒక్క ఉసామా బిన్ జైద్ తప్ప దైవప్రవక్త (సల్లం) దగ్గర ఎవరూ ఈ విషయం గురించి మాట్లాడలేరని, దైవప్రవక్త (సల్లం) ఆయన్ని అమితంగా అభిమానిస్తారని చెప్పారు. (చివరికి వారంతా ఉసామాను దైవప్రవక్త దగ్గర సిఫారసు చేయటం కోసం ఒప్పించారు). అలాగే ఉసామా వెళ్ళి దైవప్రవక్త (సల్లం)తో మాట్లాడారు.

అది విని దైవప్రవక్త (సల్లం) ఉసామాను మందలిస్తూ "ఏమిటీ...నువ్వు దేవుడు నిర్ణయించిన శిక్షలలో ఒక శిక్ష గురించి సిఫారసు చేయటానికి వచ్చావా?" అని అన్నారు.

٦٥١ ـ وعنها انَّ قُرَيشاً أهَمَّهُم شَأنُ المَرأةِ المَخزُومِيَّةِ التي سَرَقَتْ فقالوا: من يُكَلِّمُ فِيها رسولَ اللهِ ﷺ؟ فقالوا: مَنْ يَجتَرِىءُ عليهِ إلا أُسَامَةُ بنُ زيدٍ حِبُّ رسولِ اللهِ ﷺ؟ فَكَلَّمَهُ أُسَامَةُ؛ فقال رسولُ اللهِ ﷺ: «أتَشْفَعُ في حَدٍّ مِن حُدُودِ اللهِ تعالى؟!» ثم قامَ فَاخْتَطَبَ ثم قال: «إنما أَهْلَكَ مَنْ قَبْلَكُم أنَّهُم كانُوا إذَا سَرَقَ

فِيهِمُ الشَّرِيفُ تَرَكُوهُ، وإذا سَرَقَ فِيهِم الضَّعِيفُ أَقَامُوا عَلَيهِ الحَدَّ! وَايْمُ اللهِ، لو أَنَّ فاطِمَةَ بنتَ محمدٍ سَرَقَتْ لَقَطَعْتُ يَدَهَا» متفقٌ عليه.

ఆ తర్వాత లేచి ప్రజల ముందు ఉపన్యసిస్తూ, "మీకు పూర్వం గతించిన జాతులను ఈ విషయమే నాశనం చేసింది. వారు తమలో పలుకుబడి గల వ్యక్తి ఎవరైనా దొంగతనం చేస్తే అతడ్ని శిక్షించకుండా వదలిపెట్టేవారు. అదే బలహీనుడైన వ్యక్తి ఎవరయినా దొంగతనం చేస్తే అతడికి శిక్ష విధించేవారు. దైవసాక్షి! ముహమ్మద్ కూతురు ఫాతిమా అయినా సరే దొంగతనం చేస్తే నేనామె చేతిని నరికి తీరుతాను" అన్నారు.

(బుఖారీ - ముస్లిం)

*(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని శిక్షల ప్రకరణాలు)*

## ముఖ్యాంశాలు

షరీఅత్ విధించిన శిక్షల్ని తగ్గించటానికిగాని, లేదా శిక్షాపద్ధతిని మార్చటానికిగాని మానవుల్లో ఎవరికీ హక్కులేదు. ఈ విషయంలో ఒకరు మరొకరి కోసం సిఫారసు చేయటం, ఒకరి సిఫారసును అంగీకరించటం అన్నీ అధర్మ కార్యకలాపాలుగానే పరిగణించబడతాయి. ఇస్లాం ధర్మమే మొట్టమొదటిసారిగా ప్రపంచానికి 'చట్టం దృష్టిలో సమానత'ను అందించింది. ప్రజలైనా, పాలకులైనా, కులీనులైనా, కులహీనులైనా, ధనికులైనా, నిరుపేదలైనా చట్టం దృష్టిలో అందరూ సమానులేననీ, పేరు ప్రతిష్ఠలు, కులగోత్రాల ప్రాతిపదికపై శిక్షాస్మృతిలో ఎలాంటి భేదభావం ఉండకూడదని ప్రబోధించింది.

٦٥٢ - وعن أنس رضي الله عنه أنَّ النَّبِيَّ ﷺ رَأَى نُخَامَةً في القِبلَةِ، فَشَقَّ ذَلِكَ عَلَيهِ حَتَّى رُؤِيَ في وَجهِهِ، فَقَامَ فَحَكَّهُ بِيَدِهِ فقال: «إن أَحدكم إذا قَامَ في صَلاتِهِ فَإنَّهُ يُنَاجي رَبَّه، وإنَّ رَبَّهُ بَينَهُ وبَينَ القِبلَةِ، فَلاَ يَبْزُقَنَّ أَحَدُكُم قِبَلَ القِبْلَةِ،

652. హజ్రత్ అనస్ (రజి) కథనం : ఒకరోజు దైవప్రవక్త (సల్లం) (మస్జిదులో) ఖిబ్లావైపు (గోడమీద) కఫం పడి ఉండటం చూశారు. ఆ దృశ్యం చూసి ఆయన గగుర్పాటుకు లోనయ్యారు. ఆయన ముఖకవళికల్లోనూ దాని ప్రభావం కనిపించింది. వెంటనే లేచి తనే స్వయంగా దాన్ని గీకి శుభ్రపరిచారు. ఆ తరువాత ఇలా అన్నారు :

وَلكِن عَنْ يَسَارِهِ، أَوْ تَحْتَ قَدَمِهِ» ثُمَّ أَخَذَ طَرَفَ رِدائِهِ فَبَصَقَ فِيهِ، ثُمَّ رَدَّ بَعْضَهُ على بَعْضٍ فقال: «أَو يَفْعَلُ هٰكَذَا» متفقٌ عليه.
وَالأَمرُ بالبُصَاقِ عَنْ يَسَارِهِ أو تَحْتَ قَدَمِهِ هُوَ فِيما إذا كَانَ في غَيْرِ المَسجِدِ، فَأَمَّا في المَسجِدِ فَلاَ يَبصُقُ إلَّا في ثَوبِهِ.

మీలో ఎవరైనా నమాజ్ చేస్తున్నప్పుడు అతను తన ప్రభువుతో గుసగుస లాడుతుంటాడు. అతనికి ఖిబ్లా వైపునకు మధ్య అతని ప్రభువు ఉంటాడు. అందువల్ల మీలో ఎవరూ ముందు వైపు ఉమ్మివేయకూడదు. ఒకవేళ వేయ దలచుకుంటే ఎడమ వైపుగాని లేదా తన కాలిక్రిందగాని ఉమ్మివేసుకోవాలి.

ఆ తర్వాత దైవప్రవక్త (సల్లం) తన అంగవస్త్రంలోని ఒక మూలను ఎత్తి పట్టుకొని అందులో ఉమ్మివేసి వస్త్రాన్ని రెండు వైపులతో రుద్దివేస్తూ, "లేదా ఇలా చెయ్యాలి" అని అన్నారు. (బుఖారీ - ముస్లిం)

ఇమామ్ నవవీ (రహ్మాలై) ఇలా అంటు న్నారు : ఎడమ వైపుగాని, కాలిక్రిందగాని ఉమ్మివేయాలనే ఆజ్ఞ మస్జిద్ వెలుపల నమాజ్ చేసే సందర్భానికి సంబంధిం చినది. అదే మస్జిద్‌లో ఉన్నప్పుడయితే ఒక్క అంగవస్త్రంలో తప్ప మరెక్కడా ఉమ్మి వేయకూడదు.

*(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని నమాజ్ ప్రకరణాలు)*

## ముఖ్యాంశాలు

మస్జిద్‌లను పరిశుభ్రంగా ఉంచాలని, మలిన వస్తువులు కనిపిస్తే వాటిని వెంటనే మస్జిద్‌నుండి తొలగించాలని ఈ హదీసు ప్రబోధిస్తోంది. మస్జిద్‌లో అసలు ఉమ్మివేయరాదు. మస్జిద్ వెలుపల నమాజ్ చేస్తున్నప్పుడు ఖిబ్లావైపు మాత్రం ఉమ్మివేయకూడదు. ఒకవేళ అనివార్యమనుకుంటే ఎడమవైపుగాని లేదా కాలిక్రిందగాని ఉమ్మివేసుకోవాలి. మస్జిద్‌లోపల నమాజ్ చేస్తున్నప్పుడు ఉమ్మివస్తే రుమాలులోగాని, చేతిగుడ్డలోగాని ఉమ్మివేసి ఆ తర్వాత ఆ గుడ్డను రుద్దివేయాలి.